## బి.ఏ., స్పెషల్ తెలుగు – సెమిస్టర్ – 2 ఆధునిక కవితా పరిచయం

**సమయం: 3 గం. మాదిరి ప్రశ్నాపత్రం మొత్తం మార్కులు: 75**

### అ – విభాగము

**1. క్రింది వానిలో ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 8 మా**

(అ) చిక్కినకాసుచే ఁదనివిజెందు నమాయకుడెల్ల కష్టములన్
బొక్కెడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి న
ల్దిక్కులుఁగల్గులోకమున దిక్కరియున్న యరుంధతీసుతుం
డొక్కడు జన్మమెత్తె భరతోర్వకుం గడగొట్టు బిడ్డడై

(ఆ) పూపవయస్సులో వలసపోయిన చక్కని తెల్గుకైతకున్
బ్రాపకమిచ్చనట్టి రఘునాథనృపాలకుడేలియున్న తం
జాపురి మండలంబునకు జక్కగ దక్షిణభాగ భూములన్
గాపురముండె నప్పరమగర్భదరిద్రుడు నీతిమంతుడై

**2. క్రింది వానిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 3 మా**

(ఇ) తాలిమిఁబేర్చు వారలును.......భర్తకున్!

(ఈ) అంధేందూదయముల్.........సంసారముల్!

**3. క్రింది కవితలలో ఒకదానికి భావం రాయండి. 3 మా**

(ఇ) "లేదురా ఇటువంటి భూదేవి యెందూ
లేదురా మనవంటి పౌరులింకెందూ
సూర్యునీ వెలుతురుల్ సోకునందాక
ఓడలా ఝుండాలు ఆడునందాక"

(ఈ) "ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరి"దని
వెర్రిగాలి ప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది!

### ఆ – విభాగము

**3. క్రింది వానిలో మూడింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి 3×3=9మా**

(ఉ) అనుమానమేలరా! భారతీయుడనంచు భక్తితోపాడ.

(ఊ) తనకన్నా శవం నయం

(ఋ) నాల్గుపడగల హైందవ నాగరాజు

(ౠ) అమృతం కురిసిన రాత్రి! అందరూ నిద్రపోతున్నారు

(ఎ) సాధనమున పనులు సమకూరు ధరలోన

**4. క్రింది వానిలో నాలుగింటికి సంగ్రహ సమాధానాలు రాయండి** **4×3=12మా**

(ఏ) జన్మభూమి గేయ సారాంశాన్ని సంక్షిప్తంగా రాయండి.

(ఐ) వేమననీతిని సంగ్రహంగా రాయండి.

(ఒ) గబ్బిలంలో జాషువా భావాలను రాయండి.

(ఓ) శ్రీశ్రీ కవితలోని ఆర్ద్రతను విశ్లేషించండి.

(ఔ) తిలక్ మానవతావాదాన్ని సంగ్రహంగా రాయండి.

(అం) వేమన భావాలను సంగ్రహంగా రాయండి.

**6. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.** **5×8=40మా**

(క) భావకవిత్వాన్ని విశ్లేషిస్తూ, అందులో రాయప్రోలు వారి స్థానాన్ని తెలపండి.

(లేదా)

జన్మభూమి గేయంలోని కవి సందేశాన్ని వివరించండి.

(ఖ) వేమన భావాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

(లేదా)

వేమన సంస్కరణ దృష్టిని వివరించండి.

(గ) 'గబ్బిలము' ఆధారంగా జాషువా కవితారీతులను వివరించండి.

(లేదా)

'గబ్బిలము' కావ్య నామౌచిత్యాన్ని గురించి రాయండి.

(ఘ) శ్రీశ్రీ అభ్యుదయ దృష్టిని విమర్శనాత్మకంగా రాయండి.

(లేదా)

'భిక్షువర్షీయసీ' కవితలోని కవి సందేశాన్ని వివరించండి.

(ఙ) తిలక్ కవితాదృక్పథాన్ని విశ్లేషించండి.

(లేదా)

'అమృతంకురిసిన రాత్రి' కవితాసారాన్ని వివరించండి.